ఎస్ఎస్ఏ నిధుల స్వాహాపై విచారణ

బ్యాంకులో రికార్డులను పరిశీలించిన స్టేట్ ఫైనాన్స్ అధికారులు

ఖమ్మం అర్బన్, జనవరి 21: విద్యాశాఖలోని సమగ్ర శిక్షా అభియన్ ఆధ్వర్యంలో పాఠశాలలకు అందజేసే గ్రాంట్‌ను స్వాహా చేసిన ఘటనపై రాష్ట్ర అధికారులు విచారణ నిర్వహించారు. విద్యాశాఖ కార్యాలయంలో ఒప్పంద ఉద్యోగిగా పనిచేసిన వ్యక్తి రూ.1.94 కోట్ల ఎస్ఎస్ఏ గ్రాంట్‌ను తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించాడు. దీనిపై రాష్ట్ర ఫైనాన్స్ కంట్రోలర్ అధికారులు మంగళవారం జిల్లాలో విచారణ నిర్వహించారు. సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారిని సైతం ప్రశ్నించారు. కలెక్టర్, సీపీలను కలిసి నిధులు దారి మళ్లించిన విషయంపై చర్చించారు. బ్యాంకు అధికారులు దారి మళ్లించిన వ్యక్తికి రూ.లక్షల్లో నగదును అందజేయడం, ఆథరైజేషన్ లెటర్ లేకుండా సంతకం ఫోర్జరీ చేసి అకౌంట్ ఓపెన్ చేయడం, దానిపై సిబ్బంది ప్రమేయం ఉండడం వంటి అంశాలపై విచారణ చేశారు. దారి మళ్లిన నిధుల్లో ఖమ్మం జిల్లాతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిధులు కూడా ఉన్నాయి. పోలీసులు ఇప్పటికే రూ.1.10 కోట్లను రికవరీ చేశారు. కానీ, సదరు ఒప్పంద ఉద్యోగి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. రాష్ట్ర ఫైనాన్స్ కంట్రోలర్ వెంకన్న ఆధ్వర్యంలో ఆరుగురు అధికారుల బృంద సభ్యులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఖమ్మం, భద్రాద్రి డీఈవోలు సోమశేఖరశర్మ, వెంకటేశ్వరచారి, ఎఫ్ఏవో, ఎస్ఎస్ఏ అకౌంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మమత దంత వైద్య శిబిరం

దంత పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

రఘునాథపాలెం, జనవరి 21: ఖమ్మంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మమత డెంటల్ వైద్యశాల ఉచిత దంత వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టింది. కాగా, మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన డెంటల్ స్క్రీనింగ్ క్యాంపును, దంత వైద్య శిబిరాన్ని మమత డెంటల్ కళాశాల సీఎంవో వై. రాజశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.వెంకటేశ్వరరావు, ప్రజా ఆరోగ్య దంత విభాగాధిపతి డాక్టర్ కేవీఆర్ ప్రతాప్ ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం రోజెలీనా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తును పర్యవేక్షించిన సీపీ

మధిర, జనవరి 21: ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం జిల్లాలో గ్రామ సభలు జరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామసభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభలకు పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పర్యవేక్షణ చేశారు. పలుగ్రామ సభలు సందర్శించి బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై నాగుల్‌మీరా ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసభల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు.

ప్రజల అత్యాశలే సైబర్ నేరగాళ్లకు ఆయుధాలు

మామిళ్లగూడెం, జనవరి 21: ప్రజల ఆశలు, అత్యాశలే సైబర్ నేరగాళ్లకు ఆయుధాలుగా మారాయని ఖమ్మం సైబర్ క్రైమ్ డీఎస్పీ సీహెచ్ఆర్‌వీ ఫణిధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విలాసవంతమైన వస్తువులు ఇస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని చెబుతూ సైబర్ నేరగాళ్లు ప్రజల్ని మోసం చేస్తున్నారని వివరించారు. వీటితోపాటు సెల్‌ఫోన్లకు తప్పుడు లింక్‌లు పంపిస్తూ కూడా ప్రజల బ్యాంకు ఖాతాల్లోని నగదు కాజేస్తున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌లోగానీ, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌గానీ ఫిర్యాదు చేయాలని సూచించారు.

శ్రీచైతన్య ఉడాన్ క్రీడల బ్రోచర్ ఆవిష్కరణ

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీవిద్య, సిబ్బంది

ఖమ్మం అర్బన్, జనవరి 21: నగరంలోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్లో ఈ నెల 24, 25 తేదీల్లో ఓపెన్ ఉడాన్ క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. ఈ మేరకు స్కూల్లో మంగళవారం సదరు బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి ఈ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నట్లు తెలిపారు. ఓపెన్ టోర్నమెంట్‌లో ఇతర పాఠశాలల విద్యార్థులు సభ్యత్వం నమోదు చేసుకున్నారన్నారు. డీజీఎం చేతన్‌మాధుర్, ప్రిన్సిపాల్ జయసుధ, ఏజీఎం చిట్టూరి బ్రహ్మం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాకైంటు అయిన చిట్టూరి రుఖ్మంగదర రావు, తండ్రి : లేటు గోవర్ధనరావు, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణ వాస్తవ్యులు అనువారు ది.12-07-2023న ఈ దిగువ తెల్పబడిన షెడ్యూలు దాఖల ఆస్తిని పొంగలేటి మహేందర్ రెడ్డి, తండ్రి :లక్ష్మారెడ్డి, నివాసము : నారాయణపురము, కల్లూరు మండలము, ఖమ్మం జిల్లా అను వారి నుండి తహశీల్దార్ Cum జాయింట్ SRO కల్లూరు వారి వద్ద విక్రయ దస్తావేజు నెంబరు :754/2023 ద్వారా క్రయము పొందియున్నారు. సదరు పొంగులేటి మహేందర్ రెడ్డి, తండ్రి. లక్ష్మారెడ్డి మరియు వారి సోదరుడు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఉభయులు కలసి ది.18-11-2006 తేదీన ఖమ్మం జిల్లా, కల్లూరు మండలము, నారాయణపురం వాస్తవ్యులు అయిన 1.కొమ్ము ఏసు రత్నము, తండ్రి. రామయ్య, 2. గొల్లమందల దేవకరుణ, భర్త. లేటు బక్కయ్య, 3. గొల్లమందల వెంకటేశ్వర్లు, తండ్రి. లేటు బక్కయ్య, 4. గొల్లమందల రత్నం, తండ్రి. లేటు బక్కయ్య, 5. కొమ్ము అంజమ్మ, భర్త నాగేశ్వరరావు, 6. కొమ్ము రాములు, తండ్రి. ఏసురత్నము అనువార్ల నుండి, ఖమ్మం జిల్లా, కల్లూరు మండలము, నారాయణపురము రెవిన్యూ గ్రామపరిధిలో ఉండబడిన సర్వే నెంబరు 95/ఉ/2 దాఖల య.1.18 కుంటలు, సర్వే నెం. 95/ఉ/3 దాఖల య.1.29 కుంటలు వెరసి మొత్తము య.3.07 కుంటలు గల మెరక భూమిని కల్లూరు సబ్ రిజిస్ట్రార్ వారి వద్ద విక్రయ దస్తావేజు నెంబరు 1835/2006 ద్వారా క్రయము పొందియుంటిని. సదరు భూమి అనగా సర్వే నెం. 95/ఉ/3 మింజమలే య.1.29 కుంటలు మెట్ట భూమిలో కొమ్ము ఏసు రత్నము అను వారి పేర పట్టా ఉండబడి మరియు సర్వే నెం.95/ఉ/2 మింజమలే య1.18 కుంటలు, సర్వే నెంబరు 96/ఇ/2 మింజమలే య.1.17 కుంటలు,సర్వే నెంబరు 96/ఇ/3 మింజమలే య.1.17 కుంటలు సర్వే నెం.96/ఇ/4 మింజమలే య.1.01 కుంటలు మెట్ట భూమి విక్రయపరచిన వారిలో గొల్లమందల దేవకరుణ అను వారికి అత్తగారు, గొల్లమందల వెంకటేశ్వర్లు మరియు గొల్లమందల రత్నం అనువార్లకు నాయనమ్మ గారు అయిన గొల్లమందల రామమ్మా గారి పేరుతో పట్టా ఉండి మరియు సర్వే నెంబరు 96/ఇ/1 మింజమలే య 0.17 కుంటల మెట్ట భూమి విక్రయ పరచిన వారిలో గొల్లమందల దేవకరుణ అను వారికి భర్తగాను, మరియు గొల్లమందల వెంకటేశ్వర్లు, గొల్లమందల రత్నము అనువారికి తండ్రి గారు అయిన గొల్లమందల బక్కయ్య గారి పేరుతో పట్టా ఉండబడి వీరి తదనంతరము వారసత్వార్తీత్యా గొల్లమందల దేవకరుణ, గొల్లమందల వెంకటేశ్వర్లు, గొల్లమందల రత్నము అనువార్లకు సంక్రమించిన ఆస్తి అయి ఉన్నదని మరియు సర్వే నెం.95/ఉ/2 మింజమలే య.1.18 కుంటలు, సర్వే నెంబరు 96/ఇ/3 మింజమలే య1.17 కుంటలు గల మెట్ట భూమిని లేటు.గొల్లమందల అప్పయ్య గారి పేరుమీద పహానిలో నమోదు కాబడి వారి తదనంతరము వారసత్వముగా ఏకైక కూతురు అయిన కొమ్ము అంజమ్మ అను వారికి సంక్రమించి మరియు సదరు సర్వే నెంబరు 96/ఇ/2 మింజమలే య. 1.17 కుంటలు లేటు.గొల్లమందల నాగయ్య గారి పేర రెవిన్యూ పహానిలో నమోదు కాబడి వారి తధనంతరము వారసత్వముగా కొమ్ము రాములు అను వారికి సంక్రమించి మరియు సర్వే నెంబరు 96/ఇ/4 మింజమలే య.1.01 కుంటలు భూమిని కొమ్ము ఏసురత్నము అను వారి పేర పహానిలో నమోదు కాబడి సదరు పైన తెల్పబడిన విక్రయ దస్తావేజు వ్రాయించుకొను నాటికి సంపూర్ణ సర్వాధికార స్వాధీన హక్కు భుక్తము కల్గి ఉన్నదని తెల్పియున్నారు.పైన తెల్పబడిన సదరు ఆస్తులలో కొంత భాగము అనగా ఈ దికువ తెల్పబడిన షెడ్యూలు దాఖల ఆస్తిని నా కైంటు అయిన చిట్టూరి రుఖ్మంగదర రావు, తండ్రి. లేటు. గోవర్ధనరావు అను వారు తహశీల్దార్ Cum జాయింట్ SRO కల్లూరు వారి వద్ద విక్రయ దస్తావేజు నెంబరు 754/2023 ద్వారా క్రయము పొందియున్నారు. దిగువ తెల్పబడిన ఆట్టి ఆస్తి పై ఎవరికి అయిన ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల ఈ నోటీసు ఇచ్చిన వారము రోజుల లోపున తెలియపరచగలరు. పైన తెల్పిన విధముగా ఈ నోటీసు ఇచ్చిన వారము రోజుల లోపున ఎటువంటి అభ్యంతరములు రాని ఎడల దిగువ తెలుపబడిన ఆస్తికి పట్టాదారుడు అయిన చిట్టూరి రుఖ్మంగదర రావు, తండ్రి. లేటు. గోవర్ధనరావు అను వారికి సర్వ హక్కులు ఉండబడినవని భావించవలసివస్తుంది.

షెడ్యూలు దాఖల ఆస్తి :ఖమ్మం జిల్లా, కల్లూరు మండలము, నారాయణపురము గ్రామమునకు సంబంధించిన మెరక భూమి సర్వే నెంబరు 96/ఇ/4/అ దాఖల య 0.1150 కుంటలు, సర్వే నెంబరు 96/ఇ/5 దాఖల య 0.2850 కుంటలు, సర్వే నెంబరు 95/ఉ/3/అ దాఖల య 0.1900 కుంటలు, సర్వే నెంబరు 95/ఉ/2 దాఖల య 0.1900 కుంటలు కలిగిన భూమికి **హద్దులు : తూర్పు** :ఏసుమర్తి వేంకటేశ్వరరావు గారి భూమి, **పడమర** : దండు రామారావు గారి భూమి, **దక్షిణము**:ఖమ్మం నుండి సత్తుపల్లి హై వే రోడ్డు, **ఉత్తరము** : దేవర వెంకట నారాయణ మరియు ఇతరుల భూమి.

ఇట్లు : **కొండపల్లి విజయకుమార్**
అడ్వకేట్ – నోటరీ, సత్తుపల్లి,
ఖమ్మం జిల్లా.,సెల్ : 9346962044

ప్రాంతం : సత్తుపల్లి
తేది :21.01.2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

తొలిరోజు నిరసనల మధ్య గ్రామసభలు

బోనకల్లు: బ్రాహ్మణపల్లిలో పోలీసు బందోబస్తు మధ్య గ్రామసభ, ఖమ్మంరూరల్: అర్హుల జాబితాను ప్రజలకు చెబుతున్న అధికారులు, ఎర్రుపాలెం: జమలాపురంలో ప్రశ్నిస్తున్న ప్రజలు, కారేపల్లి: అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

తిరుమలాయపాలెం: బచ్చోడులో కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగిన ప్రజలు

- తప్పలతడకగా లబ్ధిదారుల ఎంపిక
- అర్హులకు మొండిచేయి చూపారని ఆగ్రహం
- గ్రామసభల్లో అధికారుల నిలదీత
- దరఖాస్తులు స్వీకరించిన అధికారులు
- తీర్థాలలో ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

వేంసూరు : కుంచపర్తి గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోనకల్లు, జనవరి 21: నాడు సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు కుంట నుంచి ఎన్ని ఎకరాలు ఉన్నా అన్ని ఎకరాల్లో రైతులకు రైతుబంధు పథకాన్ని ఎలా ఇచ్చారో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు, మాజీసర్పంచ్ జెర్రిపోతుల రవీందర్, సీపీఎం నాయకులు పూర్ణచంద్రరావు, వ్యవసాయ కూలీలు అధికారులను నిలదీశారు. మంగళవారం సంక్షేమ పథకాలపై మండలంలోని బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, పెద్దబీరవల్లి, రామాపురం, గార్లపాడు, చిన్నబీరవల్లి, జానకీపురం, లక్ష్మీపురం గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. స్పెషలాఫీసర్ లబ్ధిదారుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. దీంతో గ్రామసభలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన గ్రామసభ వద్దకు చేరుకొని ఆందోళనకారులను శాంతింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, నియోజకవర్గ స్పెషల్ఆఫీసర్ ఆశాలత మాట్లాడుతూ గ్రామసభలో చదివిన లబ్ధిదారుల వివరాలు ఫైనల్ కావని, ఈ పథకాలకు అర్హులైన వారు మిస్సైతే వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అని శెట్టి పున్నంచందర్, ఎంపీడీవో రమాదేవి, ఆర్ఐ లక్ష్మణ్, స్పెషలాఫీసర్లు సురేశ్, ఎం.నవీన్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, వీవీఎన్.శాస్త్రీ, వై.శ్రీనివాసరావు, పీ.వినయ్‌కుమార్, గ్రామ స్పెషలాఫీసర్లు సురేశ్, శ్రీనివాస్, మనోహర్, రాధాకృష్ణ మూర్తి, రాము, నరేష్, సమత, రాధమ్మ పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, జనవరి 21: మండలంలోని చిరుమర్రి, గంధసిరి, మేడేపల్లి మల్లారం, పమ్మి పెద్దమండవ, వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామ సభలు ప్రారంభం అయ్యాయి. రైతు భరోసా మినహా మిగిలిన పథకాల్లో కేవలం పది శాతం మాత్రమే లబ్ధిదారులను ప్రకటించటంతో అధికారులను లబ్ధిదారులు నిలదీశారు. ఏ ప్రాతిపదికన తమ పేరు రాలేదని నిలదీస్తే మాకే తెలియదని అనటం కొసమెరుపు.

మధిరలో..

మధిర, జనవరి 21: ప్రజాపాలనలో భాగంగా మధిర మున్సిపాలిటీలోని 11, 12, 13, 14, 8, 19, 9, 10 వార్డులతో పాటు, మండలంలోని నిధానపురం, ఖాజీపురం, నక్కలగరుబు, మునగాల, నాగవరప్పాడు, అల్లీనగరం, బయ్యారం, వెంకటాపురం, చిలుకూరు, తొండలగోపవరం, ఇల్లూరు, దేశినేనిపాలెం, మల్లారం, రామచంద్రాపురం గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్లు సంబంధిత సంక్షేమ పథకాలపై గ్రామసభల్లో అర్హులైన వారి పేర్లను చదివి వినిపించారు. పేర్లు లేకపోవడంపై మహిళలు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, స్పెషలాఫీసర్లు నరేశ్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, గోపాల్, ప్రవీణ్, వార్డు స్పెషలాఫీసర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి, జనవరి 21: సంక్షేమ పథకాల అమలు కోసం అబ్ధిదారుల ఎంపిక మంగళవారం నుంచి నిర్వహిస్తున్న గ్రామసభలు ప్రజల నిరసనల మధ్య కొనసాగాయి. మండల వ్యాప్తంగా అనర్హులకు జాబితాలో అవకాశం కల్పించి అర్హులను ఎంపిక చేయడంలో అధికారులు విఫలమయ్యారని నిరసన వ్యక్తం చేశారు. ప్రజలు నిరసనల మధ్య సమావేశాలను ముగించారు. గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారి జీ.గంగాధర్, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో జీ.సురేందర్, ఏవో బట్టు అశోక్‌కుమార్, ఎంఈవో జయరాజు, ఎంపీవో రవీంద్రప్రసాద్, ఎస్సై రాజారాంతో పాటు, అధికారులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్‌లో..

ఖమ్మం రూరల్, జనవరి 21: సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా మండలంలో మంగళవారం జరిగిన గ్రామ సభల్లో ప్రజలు తిరగబడ్డారు. తొలిరోజు మొత్తం ఆరు గ్రామాల్లో అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేశారు. మండలంలోని గోళ్లపాడు, చింతపల్లి, మద్దుపల్లి, తీర్థాల, కాచిరాజుగూడెం, తనగంపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో ఎస్ కుమార్, తహసీల్దార్ పీ రాంప్రసాద్, ఎంపీవో రాజారావు, సీడీపీవో కమలప్రియతో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు. మద్దుపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో సీడీపీఓ కమలప్రియ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆత్మీయ భరోసలో పేరు ఎందుకు రాలేదని ప్రజ లు అధికారులను నిలదీశారు. దీంతో పోలీసులు వచ్చి ప్రజలను వేదిక వద్దకు రాకుండా అడ్డుపడ్డారు. తీర్థాల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులపై తిరగబడ్డారు.

కూసుమంచిలో..

కూసుమంచి, జనవరి 21: ప్రభుత్వం చేపట్టిన నాలుగు ప్రభుత్వ పథకాల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభలు గందరగోళంగా మారాయి. జాబితాలు ప్రకటించగానే ప్రజలు అర్హులుగా ఉండి పేరు రానివారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గట్టుసింగారం, నర్సింహులగూడెం, మల్లాయిగూడెం, నేలపట్లలో అర్హుల జాబితా ప్రకటించగానే తమ పేర్లు లేవని ప్రజలు అధికారులను నిలదీశారు. జాబితాల్లో పేర్లు లేని వారు ఇదే గ్రామసభల్లో తిరిగి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ గంటా శ్రీలత అన్నారు. గ్రామసభల్లో ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ కరుణశ్రీ, ఏవో వాణి, ఎంపీఈవో రామచందర్ రావు, హెచ్‌వో అపర్ణ, రంజిత్ రెడ్డి, కోటేశ్వరరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, జనవరి 21: ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికకు మండలంలో మంగళవారం జరిగిన గ్రామసభలు రసాభాసగా మారాయి. బచ్చోడులో అధికార, విపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదాల మధ్య వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్, సీపీఐ (ఎంఎల్ న్యూడమోక్రసీ), సీపీఎంకు చెందిన నాయకులు, ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని అధికారులను నిలదీశారు. అనర్హులను, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులను ఎంపిక చేశారంటు ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుడు రామసహాయం అరవిందరెడ్డి, మాజీ సర్పంచ్ రామసహాయం హరితరెడ్డి జోక్యం చేసుకొని మా ప్రభుత్వం మా ఇష్టం మా ఇష్టమెచ్చిన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసుకుంటామని ప్రజలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఏమీ చేసుకుంటారో చేసుకోండి అంటు అధికారులను తీసుకొని గ్రామ సభ నుంచి వెళ్లిపొయ్యారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, జనవరి 21: మండలంలో మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ప్రజలు అర్హులైన తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవంటూ అధికారులను నిలదీశారు. మీనవోలులో జరుగుతున్న గ్రామసభను డీపీవో ఆశాలత సందర్శించి అధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీవో పీ.సురేందర్, ఏవో శివసాయి, గ్రామప్రత్యేక అధికారులు, గ్రామకార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, జనవరి 21: మండలంలో పలుగ్రామాల్లో జరిగిన మొదటిరోజు గ్రామసభ అడుగడుగునా అడ్డగింతలతో ముగిసింది. జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో అధికారులను నిలదీశారు. మండలంలోని తీగలబంజరలో సర్వే పారదర్శకంగా నిర్వహించలేదని, తిరిగి సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామస్తులు ఘెరావు చేశారు. ఒకదశలో సభను అడ్డుకునే ప్రయత్నం చేయగా స్థానిక ఎస్సై సూరజ్ గ్రామసభ వద్దకు చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి సభను కొనసాగించారు. మంగళవారం అన్నవరం, చిన్నగోపతి, చిన్నమునగాల, గద్దలగూడెం, మేకలకుంట, రాజ్యతండా, తీగలబంజర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

వేంసూరులో..

వేంసూరు, జనవరి 21: నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభల్లో ప్రజల నుంచి నిరసన సెగలు వెల్లువెత్తాయి. కుంచపర్తి గ్రామసభల్లో పథకాల అర్హుల జాబితా చదివి వినిపించారు. గ్రామంలో కాంగ్రెస్ నాయకుల తల్లుల పేర్లు ఇందిరమ్మ ఇళ్లు అర్హుల జాబితాలో రావడంతో కాంగ్రెస్ నాయకులే అధికారులను నిలదీశారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, జనవరి 21: కల్లూరు, పెనుబల్లి మండలాల్లో జరిగిన గ్రామసబలు మొదటిరోజు గందరగోళంగా జరిగాయి. ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఒక దరఖాస్తు అన్ని పథకాలకు వర్తిస్తుందా లేదా, దరఖాస్తులు ఎలా పెట్టుకోవాలనే అంశాలపై అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడంతో గందరగోళంగా మారాయి. కల్లూరు పంచాయతీలో జాబితాలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు రాలేదంటూ ప్రజలు ఆందోళన చేశారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్, జనవరి 21: మండలంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో గందరగోళం నెలకొంది. తుంబూరులో అధికారులకు, ప్రజలకు మధ్య సమన్వయ లోపంతో గ్రామ సభ రసాభాసగా మారింది. అధికారులు సరైన సమాచారం అందించడం లేదంటూ స్థానికులు మండిపడ్డారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 1, 2, 3,4, 5, 6, 15, 16, 17 వార్డుల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన సభల్లో పథకాలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. పథకాలకు జాబితాలో పేర్లు లేని ప్రజలు మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు.

వైరాలో..

వైరాటౌన్, జనవరి 21: మండలంలోని అష్టగుర్తి, దాచాపురం, గన్నవరం, గొల్లెనపాడు, ఖానాపురం, కొష్టాల, లక్ష్మీపురం, పుణ్యపురం, స్టేజి పినపాక పంచాయతీల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఎంపిక జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ సీహెచ్.వేణు, మండల ప్రత్యేక అధికారి కస్తాల సత్యనారాయణ, తహసీల్దార్ కె.శ్రీనివాసరావు ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలను పర్యవేక్షించారు.

కొణిజర్ల: ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు, వైరా టౌన్: గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు, కూసుమంచి: అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు, ఖమ్మం రూరల్: మద్దులపల్లిలో జాబితాలో పేర్లు చూసుకుంటున్న ప్రజలు

సత్తుపల్లిటౌన్: దరఖాస్తులు అందిస్తున్న ప్రజలు, పెనుబల్లి : గంగిదేవిపాడులో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి, ఖమ్మం రూరల్: తీర్థాలలో అధికారులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, పెనుబల్లి: ఎడ్లబంజరలో దరఖాస్తు చేస్తున్న మహిళ

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గురుకులాల్లో ప్రవేశాలకు నిర్వహించి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మంగళవారం తెలిపారు. ఫిబ్రవరి 1లోపు www,tgcet.cgg.gov.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇంగ్లిషు మీడియంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 9 తరగతుల్లో ఖాళీ సీట్ల కోసమూ దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

పేరు రాలేదని ఆందోళ న చెందవద్దు - అదనపు కలెక్టర్

ముదిగొండ, జనవరి 7: సంక్షేమ పథకాల ఎంపికలో జాబితాలో లబ్ధిదారుల పేరు రాలేదని ఆందోళన వద్దని అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని